ఆదిలాబాద్
కేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్
సూర్య 18వ వసంతంలోకి ...
బుధవారం 09 ఏప్రిల్ 2025 పేజీలు 03




రాజీవ్ యువ వికాసం
## దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి
**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్ :**
నిరుద్యోగ యువత అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్



రావు లతో కలిసి సందర్శించి రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూత అందించి అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఎస్. సి., ఎస్. టి., బి. సి., మైనారిటీ, ఇతర ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువత మీ - సేవ కేంద్రాల ద్వారా చేసుకున్న దరఖాస్తుల ప్రతులను సంబంధిత దరఖాస్తుదారుల నుండి తీసుకొని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేందుకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. దరఖాస్తు తో పాటు జతపరచవలసిన పత్రాలు పరిశీలించాలని, ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ లలో వచ్చిన దరఖాస్తులను ఓబిఎంఎంఎస్ పోర్టల్ లో నమోదు ప్రక్రియను పరిశీలించి పథకం నిర్వహణపై అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ . డి. సజీవన్, మండల తహసిల్దార్ రోహిత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఈ - డిస్టిక్ మేనేజర్ గౌతమ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**విధులకు అడ్డు తగిలిన ఇద్దరిపై చర్యలు తీసుకోవాలి**
**- భర్తన్ పెట్ బీట్ ఆఫీసర్ రుబీనా**
2 లో





## షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
**- షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్**





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**
షెడ్యూల్డ్ కులముల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. మంగళవారం పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో గల మిలీనియం హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సంచాలకులు డా. జి. సునీలా బాబు, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, కోయ శ్రీహర్ష పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ, మంచిర్యాల, పెద్దపల్లి డి.సి.పి.లు ఎ. భాస్కర్, పి.కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులముల జాతీయ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని అట్రాసిటీ కేసులలో బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా



చర్యలు చేపట్టి పరిహారం అందించాలని, ఎఫ్.ఐ.ఆర్., కన్విక్షన్లకు సంబంధించి సరైన విధముగా పోలీసు శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి. కేసులలో 60 రోజుల లోగా చార్జ్ షీట్ నమోదు చేయాలని తెలిపారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే నగదును అర్హత గల వారికి త్వరితగతిన అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. షెడ్యూల్డ్ కులాల వారికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలలో సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించే సభలలో సంబంధిత శాఖలను సమన్వయం చేయాలని, ఈ సభలకు అందరు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు, జిల్లా అధికార యంత్రాంగం మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అట్రాసిటీ కేసులకు సంబంధించి పరిహారం విషయంలో జిల్లాలో 2022 వరకు పరిహారం అందించడం జరిగిందని, తదుపరి బడ్జెట్ కొరకు ఉన్నతాధికారులకు విన్నవించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి.ల అభివృద్ధికి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడంలో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను 35 లక్షల రూపాయలు మంజూరు కాగా 14 కులాంతర వివాహ జంటలకు అందించడం జరిగిందని తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం క్రింద జిల్లాలో 13 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 5 మంది అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వీరిలో ముగ్గురు విద్యార్థులకు నిధులు విడుదల చేయడం జరిగిందని, మిగిలిన ఇద్దరు విద్యార్థులు సంబంధిత పత్రాలను ఆన్లైన్లో సమర్పించిన తరువాత నిధులు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.
డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలోని హత్య, అట్రాసిటీ కేసులకు సంబంధించి పోలీసు శాఖ పరిధిలో సమగ్రంగా విచారించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. కోర్టు లేనందున అట్టి కోర్టు ఏర్పాటుకై పరిశీలించాలని జాతీయ కమీషన్ దృష్టికి తీసుకువెళ్ళగా కమీషన్ సభ్యులు స్పందిస్తూ కోర్టు ఏర్పాటు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అనంతరం అట్రాసిటీ కేసులకు సంబంధించి డివిజన్ల వారిగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, రాజస్వ మండల అధికారులు, మంచిర్యాల, బెల్లంపల్లి, జైపూర్, పెద్దపల్లి ఎ.సి.పి.లు, పోలీసు శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో**
## లబ్ది చేకూరుతుంది
**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్,ఏప్రల్08,సూర్య మేజర్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్ కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలని వాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకల్యాణి, ఖానాపూర్ తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత,



ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 09 ఏప్రిల్ 2025

## సన్న బియ్యం లబ్ధిదారులతో మధ్యాహ్న భోజనం చేసిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్ ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్.

రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో నిర్మల్ రూరల్ మండలం మేడిపల్లి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు రాజుల లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు సన్న బియ్యం పథకంపై వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. సన్న బియ్యం పథకంలో పేదలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్ ,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ,మాజీ ఎంపీపీలు సాద సుదర్శన్ ,కొరిపల్లి రామేశ్వర్ రెడ్డి ,గాంధ్ర విలాస్ ,కుంట పద్మాకర్, తదితరులు ఉన్నారు.





## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి పాల్గొన్న డిసిసి అధ్యక్షులు విశ్వ ప్రసాద్

కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్

కాగజ్ నగర్ పట్టణంలోని 22 వ వార్డు మార్కెట్ ఏరియాలో మంగళవారం జేబీ జేబీ జేఎస్ కార్యక్రమంలో కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా డిసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌తో కలిసి పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్ మరియు మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు నాయకులు. ఈ సందర్భంగాలి ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ దేశంలో అప్రజాస్వామిక నియంతృత్వ పాలన కొనసాగిస్తునటువంటి బీజేపీ పార్టీ విధానాలను ఎండగట్టారు నిండు పార్లమెంట్ సభలో కేంద్ర మంత్రి వర్యులు అమిత్ష బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవహేళన చేస్తూ మాట్లాడారు. ఈ దేశపు రాజ్యాంగాన్ని మార్చాలని పదే పదే ప్రయస్తున్నటువంటి బీజేపీ.,ఆర్ఎస్ఎస్ విధానాలను ప్రజలకు తెలియజేయాలని అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్వేచ్ఛ సామాజిక సమానత్వాన్ని బిజెపి ప్రభుత్వం నుండి కాపాడాలని ఇచ్చినటు వంటి రాజ్యాంగ పిటికను చదివి ప్రజలతో కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లెఫ్ట్ నెంట్ గా ఉద్యోగం సాధించి మేజర్‌గా పదోన్నతి

జైపూర్ ,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్

జైపూర్ మండలం కుందారం గ్రామానికి చెందిన ఆకుదారి రాజకుమార్ సాఫ్ట్వేర్ ఉద్యోగి సతీమణి మీనాక్షి గ్రేస్ ఆర్మీలో లెఫ్ట్ నెంట్ గా ఉద్యోగం సాధించి మేజర్ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఆమె ఆర్మీలో ఉన్నత అధికారులతో మేజర్ గా పదవి బాధ్యతలు చేపట్టి, సెలవులపై సోమవారం రాత్రి స్థానిక గ్రామంలోని సొంత ఇంటికి చేరగా, కుటుంబ సభ్యులతో పాటు స్థానిక గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పేద కుటుంబంలో పుట్టిన మీనాక్షి గ్రేస్ ఆదిలాబాద్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకొని ,దేశ రక్షణ శాఖలో కొలువుపై ఆసక్తితో ఆర్మీ ఉద్యోగం సాధించినట్లుగా భర్త రాజకుమార్ పేర్కొన్నారు. పెళ్లయిన తర్వాత కూడా ఇద్దరు చిన్నపిల్లలను అత్తమామ పర్యవేక్షణలో ఉంచి పిల్లలపై గల మమకార ఒత్తిడిని జయించి దేశ రక్షణ సేవలో ఉద్యోగం చేస్తూ మహిళలోకానికి ఆదర్శంగా నిలిచారని స్థానిక నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా మేజర్ మీనాక్షి గ్రేస్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఆర్మీలో పురుషులతో సమాన అవకాశాన్ని కల్పించడానికి భారత సైన్యం మహిళా అధికారులకు శాశ్వత కమిషన్ మంజూరు చేసినట్లు తెలిపారుసహచరులతో సమానంగా ఉన్నత పదవి ,బాధ్యతలను నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.



## పోషణ పక్వాడా పై అవగాహన

జన్నారం, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్ :

జన్నారం-2 అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, తల్లులు సరైన పోషకాహారం తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ పద్మ అవగాహన కల్పించారు. పోషణ పక్వాడ ప్రోగ్రామ్స్ మంగళవారం నుంచి ఈనెల 22వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారంగా అన్ని అంగన్వాడీ సెంటర్లలో పోషకాహారం పై తల్లులకు నిర్వహించే అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం జన్నారం-2 అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరిగిందని సూపర్వైజర్ పద్మ తెలిపారు. గర్భిణీలు మొదటి నెల నుండి బిడ్డకు వెయ్యి రోజులు వచ్చేవరకు ఏ రకంగా ఉండాలో అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో అంగన్వాడీ టీచర్ సుజాత, సునీత, పార్వతి, ఆశ కార్యకర్తలు అంజుం, భాను, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

జన్నారం, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్ :

పీసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమం గత ఆరు వారాల నుండి కొనసాగుతుంది. వేసవి కాలం లో ప్రతి మంగళవారం వార సంత కు వచ్చే వివిధ గ్రామలకు చెందిన ప్రజల దాహార్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు పీసిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముదుగు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇదే కాకుండా ఇంకా ఎన్నో మంచి పనులు చేస్తూ ముందుకు వస్తున్న మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, మాజీ వార్డు సభ్యులు బినవేణి గంగన్న యాదవ్, యూత్ నాయకులు ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



విధులకు అడ్డు తగిలిన

## ఇద్దరిపై చర్యలు తీసుకోవాలి

### - భర్తన్ పెట్ బీట్ ఆఫీసర్ రుబీనా

జన్నారం, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్ :

తన విధులకు అడ్డు తగిలిన కవ్వాల్ గ్రామానికి చెందిన అజాజ్, రియాజుద్దీన్ లపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ తనకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా అటవీ అధికారులతో పాటు లక్షెట్టిపేట సీఐ, జన్నారం ఎస్సైలకు ఫిర్యాదు చేయడం జరిగిందని భర్తన్ పేట బీట్ ఆఫీసర్ రుబీనా తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సెక్షన్ ఆఫీసర్ హనుమంతరావుతో కలిసి బీట్ ఆఫీసర్ రుబీనా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 4న కవ్వాల్ సెక్షన్‌లోని వాగులో అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ లో తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి ఇసుక ఎవరికి అని ట్రాక్టర్ డ్రైవర్ ను అడిగేలోపే యజమాని అజీజ్ వచ్చి నానా బూతులు తిడుతూ తనపై చేయి వేసుకున్నాడని ఆరోపించారు. ఇసుక ట్రాక్టర్ ను ఇంధన్ పల్లి రేంజ్‌కు తీసుకెళ్తుండగా కొత్తపేట వద్ద మరో వ్యక్తి రియాజొద్దీన్ వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిట్టుతూ తనను తన భర్తను కర్రతో కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. వీరిద్దరితో తనకు ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## పేదల కడుపు నింపాలనే

### ఉద్దేశ్యంతో సన్న బియ్యం పథకం

### - సన్న బియ్యం లబ్ధిదారుల ఇంట్లో తహసిల్దార్ సామూహిక భోజనం

మందమర్రి, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశ్యంతో తీసుకువచ్చిన నాణ్యమైన సన్న బియ్యం పథకం ఎంతో చేయుతనిచ్చిందని మందమర్రి మండల తహసీల్దార్ సతీష్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒకటో జోన్ కు చెందిన సన్న బియ్యం లబ్ధిదారులు పొన్నగంటి సుగుణ - లింగయ్య దంపతులు సన్న బియ్యంతో వంట చేయగా స్వయంగా వారి ఇంటికి వెళ్లిన మండల తహసిల్దార్ సతీష్ , డి.టీ రవీందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్ లతో కలిసి సన్నబియ్యంతో చేసిన వంటను లబ్ది దారుల కుటుంబ సభ్యులతో కలిసి సామూహికంగా భుజించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ పేదలకు పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ప్రతి ఒక్క నిరుపేద కుటుంబం సన్న బియ్యంతో మూడు పూటలా కడుపునిండా భుజించాలనే ఆశయంతో ధనవంతులు తినే సన్న బియ్యాన్ని రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, చౌక ధరల దుకాణంలో సకాలంలో వెళ్లి సన్నబియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ది దారులకు బియ్యం పంపిణీ తూకంలో గాని, పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నట్లైతే రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తెలిపారు.



## చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

### -ఎమ్మెల్యే కోవ లక్ష్మి

వాంకిడి ,ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్

యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. డైలీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాంకిడి ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ టోర్నమెంటు మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దారుఢ్యం అలవడుతుందని అన్నారు. ఎంచుకున్న రంగంలో గుర్తింపు సాధించి పుట్టి పెరిగిన ఊరికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో ఆడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మాజీ జెడ్పిటీసి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అజయ కుమార్, తిర్యాణి మండల పార్టీ అధ్యక్షుడు జగదీష్, మాజీ సర్పంచులు బండె తుకారాం, అయ్యుబ్, వ్యాపార వేత్తలు గాదె విలాస్, గాదె అవినాష్, ప్రవీణ్, డైలీ క్రికెట్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో నుండి

### పుస్తెలతాడు లాక్కెళ్ళిన దొంగలు

కాగజ్నగర్.,సూర్య మేజర్ న్యూస్

కాగజ్నగర్ పట్టణంలోని కాపు వాడలో మంగళవారం తెల్లవారుజామున డోకే రోజా రమణి(మాజీ బెజ్జూర్ మండల అధ్యక్షురాలు) (వైఫ్ ఆఫ్. డోకే వెంకన్న ముంజంపల్లి బారెగూడ )అనే గృహిణి ఎగిలివారంగా మసక చీకట్లో రైల్వే గేటు అవతల కాపు వాడలోని తమ ఇంటి ముందు వాకిలి ఊడిచి అలుకు చల్లి ముగ్గు వేస్తుండగా గుర్తుతెలియని మాస్కులు ధరించి ఉన్న ఇద్దరు వ్యక్తులు రోజారమణి మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా మెడలో నుంచి లాక్కెళ్లారు. కంగు తిన్న రోజా రమణి తేరుకొని ఇంట్లో వారి,చుట్టుపక్కలవారి సహాయంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి కేసు నమోదు చేసుకుని దొంగల ఆచూకీ కొరకై విచారణ మొదలుపెట్టారు.

## సన్న బియ్యం పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రె

**వాంకిడి ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా



కలెక్టర్ వెంకటేష్ ధోత్రె అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని డిఆర్ డిపోలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రతీ లబ్ధిదారులని తప్పనిసరిగా బియ్యం పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం వాంకికి జీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. మొక్కల పెంపకం, సంరక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటేందుకు సిద్ధం చేసిన బెడ్లు ఖాళీగా ఉండటంతో వివరణ కోరారు. కొన్ని బెడ్స్లో మొక్కలు ఎండిపోయి ఉండటంతో వ్యవసాయ, అటవి శాఖ వారి నుంచి మొక్కల పెంపకంపై సలహాలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలో పంచామృతం అందుబాటులో ఉండాలని, క్రమం తప్పకుండా నీళ్లు పట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రియాజ్ అలీ, ఎంపిడివో ప్రవీణ్ కుమార్. ఏపివో శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో జోడేఘాట్ పోస్టర్ల విడుదల

**జన్నారం, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్ :**

ఈనెల 12, 13, 14 తేదీలలో జోడేఘాట్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను మంగళవారంలో జన్నారం ప్రెస్ క్లబ్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షులు రాయి సిడాం కాళి మాట్లాడుతూ ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆవిర్భవించి 28 సంవత్సరాలు పూర్తి కావస్తుందన్నారు. ఈ సందర్భంగా ఈనెల 12 13 14 తేదీలలో కొమరం భీం అమరత్వం పొందిన గడ్డపై తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీలంతా మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి మండాడి నానేశ్వర్ , రాయి సెంటర్ సార్మెడి, సోనీరావు లున్నారు.

## నేతకాని సంఘం జిల్లా భవనానికి 50 లక్షలు ఎంపీ వంశీకృష్ణ మంజూరు చేయించడం అభినందనీయం - నేతకాని మహర్ సంఘం వెల్లడి.

**బెల్లంపల్లి, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్:**

నేతకాని మహర్ హక్కుల సేవా సంఘం జిల్లా భవనానికి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఎంపీ ల్యాండ్స్ నిధులు రూ 50లక్షలు మంజూరు చేయించారని తెలంగాణ నేతకాని హక్కుల సేవా సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దుర్గం గోపాల్, జిల్లా సీనియర్ నాయకులు ముడిమడుగుల మహేందర్ లు తెలిపారు. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2023లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే లు గడ్డం వినోద్,గడ్డం వివేక్ లు జిల్లా నేతకాని సంఘం భవనానికి నిధులు మంజూరు చేయించి భవన నిర్మాణానికి అన్నివిధాల కృషిచేస్తామని వారు ఇచ్చిన హామీని నేడు ఎంపీ నిలబెట్టుకున్నారని వారు స్పష్టం చేశారు.ఎంపీ కి, ఎమ్మెల్యే లు తమ సంఘానికి చేసిన చేసిన కృషి జీవిత కాలం మర్చిపోమన్నారు.2007 లో జాడి మల్లయ్య 12 గుంటల భూమి ఇవ్వడంతో మంచిర్యాల పట్టణంలోని సున్నంబట్టి వాడలో రూ,, 3 కోట్లతో భావన నిర్మాణం చేపట్టామన్నారు. అందుకు ఐ టీ డీ ఏ చీఫ్ ఇంజనీర్ ముడిమడుగుల శంకర్ నేడు ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపీ కోటా నిధులు మంజూరు చేయించడంతో భవనంలో రెండవ అంతస్తు నిర్మించనున్నట్టు వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నేతకాని మహర్ హక్కుల సేవా సంఘం జిల్లా నాయకులు జాడి మహేష్,గట్టు బానేష్,గట్టు శివ లింగయ్య,దుర్గం రామకృష్ణ,గోమాస రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.




## క్రికెట్ అకాడమీలో మూడవ పిచ్ ను ప్రారంభించిన సివిల్ జడ్జి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీలో మూడవ పిచ్ ను బెల్లంపల్లి సివిల్ జడ్జి ముఖేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమీ వారు ఏర్పాటు చేసిన సదుపాయాలను క్రీడాకారులు ఉపయోగించుకొని నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి రవికుమార్, క్రికెట్ అకాడమీ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ గౌతం, వివిధ పాఠశాలలకు సంబంధించిన పీఈటీలు, శిక్షణ పొందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏసీపీ ని సన్మానించిన క్రికెట్ అకాడమీ సభ్యులు

బెల్లంపల్లి, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ మురళీ మెమోరియల్ క్రికెట్ అకాడమీలో మూడవ పిచ్ ని నూతనంగా నిర్మించిన సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ను అకాడమీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు. ఈ క్రికెట్ అకాడమీని గతంలో ఏసీపి ప్రారంభించిన విషయం తెలిసిందే. అందుకు కృతజ్ఞతగా అకాడమీ సభ్యులు ఏసీపి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఏసీపి ని కలిసిన వారిలో అకాడమీ కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, కోచ్ గౌతమ్, అకాడమీ సభ్యులు రెడ్డి శ్రీనివాస్, డేవిడ్, పి. హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాలిసెట్ ఉచిత శిక్షణ

**మందమర్రి, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో టీఎస్ పాలిసెట్ 2025 పరీక్షకు ఉచిత బోధన తరగతులు నిర్వహిస్తున్నామని సింగరేణి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం తెలిపారు. పట్టణంలోని పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సిఎండి ఇన్ బలరాం, డైరెక్టర్ (పా) కె వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 నుండి మే 10 వ తారీఖు వరకు సింగరేణి పాఠశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2025 లో పదవ తరగతి పూర్తి చేసి, సింగరేణి పాఠశాలతో పాటు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువు కున్న సింగరేణి ఉద్యోగుల పిల్లలు అర్హులని ఆయన స్పష్టంచేశారు. పాలిసెట్ అర్హత పరీక్ష ద్వారా విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ వంటి విభాగాల్లో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చని ఆయన సూచించారు. లాటరల్ ఎంట్రీ ద్వారా ఇంజనీరింగ్ డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చని, ప్రభుత్వ/ప్రైవేట్ రంగ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు సైతం పొందేందుకు అవకాశం ఉందని, అలాగే స్వంతంగా పరిశ్రమ/వ్యాపారం స్థాపించి స్వయం ఉపాధి పొందవచ్చునని తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలకు 98492 15692 గల నెంబరులో సంప్రదించాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**జైపూర్ ఏప్రిల్ 8,సూర్య మేజర్ న్యూస్.**

జైపూర్ మండలం ఇందారం ఎక్స్ రోడ్ లోని మలుపులో కారును తుఫాన్ వాహనం ఢీకొనడంతో భారీ రోడ్డు ప్రమాదం జరిగినట్లు జైపూర్ పోలీసు వారు వెల్లడించారు.కరీంనగర్ జిల్లా ఇందుర్తి గ్రామానికి చెందిన నడిగొట్టు కిరణ్ కుటుంబ సభ్యులు సోమవారం ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలై ఒకరు మరణించినట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు. పోలీసు వారి వివరాల ప్రకారం మంచిర్యాల లోని బంధువుల ఇంటికి ఫంక్షన్ కు వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇందారం ఎక్స్ రోడ్ వద్ద చెన్నూరు వైపు నుండి అతివేగంగా, అజాగ్రత్తగా తుఫాన్ వాహనం వచ్చి ఫిర్యాదుదారుని యొక్క కారును ఢీ కొట్టినట్లు తెలిపారు.ప్రమాదానికి గురైన కారులో ఉన్నవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా,ఆకాంక్షనే మహిళకు కాలు ఫ్రాక్చర్ అయినదని,సంధ్యారాణి అనే మహిళ మరణించినట్టుగా వైద్యులు నిర్ధారించారని తెలిపారు. తుఫాన్ వాహన డ్రైవర్ ఆదిలాబాద్ కు చెందిన రవికుమార్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న తోటి పోలీసులను సన్మానించిన ఎస్సై, సిబ్బంది.

**కాగజ్నగర్ సూర్య మేజర్ న్యూస్ ఏప్రిల్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ సబ్ డివిజన్ పరిధిలోని ఈస్గాం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు పోలీసులు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారిని శనివారం నాడు ఘనంగా సన్మానించిన ఈస్ గాం ఎస్ ఐ మహేందర్ గత ఐదు సంవత్సరాల నుండి ఈస్గాం పోలీస్ స్టేషన్లో క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నయీం , వాంకిడికి, ఉమెన్ కానిస్టేబుల్ విజయ సిర్పూర్ టీకి బదిలీ అయినందున ఈస్గాం ఎస్ఐ శాలువాలతో వారిరువురిని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో తోటి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలకు స్వరాజ్యాన్ని అందించే దీపం మా భూమి రథయాత్ర

**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎస్సీ,ఎస్టీలు రాజ్యాధికారం సాధించడానికి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నా డాక్టర్ విశారదన్ మహారాజ్ లక్ష కిలోమీటర్ల రథయాత్రను ఆదిలాబాద్లో ఏప్రిల్ 14న ప్రారంభించబోతున్న సందర్భంగా మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలో ని సూపర్ బజార్ ఏరియాలో బీసీ, ఎస్సీ, ఎస్టీల జేఏసీ రైట్స్ & రాజ్యాధికార సాధన పట్టణ అధ్యక్షులు మాదాసు రాజు, బీసీ నాయకులు రమేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లానాయకులు జంగ పెల్లి రామస్వామి, నందిపాటి రాజు, నాయకులు కనకరాజు, డప్పు కళాకారుడు ఆసం లింగయ్య, భవన నిర్మాణ సంఘం కార్యదర్శి అల్లి నరసయ్య , కరపత్రాలను ఆవిష్కరించి రామకృష్ణాపూర్ బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులకు పట్టణ ప్రజలకు మాభూమి రథయాత్రను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## వృత్తి శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి - సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్

**మందమర్రి, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్.**

మహిళల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ కోరారు. మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ వృత్తి శిక్షణ తరగతులు ఈనెల ముగిస్తుండటంతో శిక్షణ శిబిరాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు, యువతులకు, యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఈ సంవత్సరం ఏరియాలో మహిళలకు, యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్, బ్యూటిషన్, కంప్యూటర్ కోర్సులు ప్రారంభించామన్నారు. మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని సింగరేణి సేవా సమితి ఎన్నో కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన వాటిని విక్రయించడానికి హైదరాబాద్ శిల్పారామంలో, ప్రతి సంవత్సరం జరుగు నాంపల్లి ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్లో స్టాల్స్ నిర్వహిస్తున్నామన్నారు. మహిళలందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, మణి, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ నెల్సన్, కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ నరేష్, శిక్షకురాలు రజిత, అభ్యర్థులు పాల్గొన్నారు.

## నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుల ఎన్నిక.

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 08, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని స్థానిక న్యాయస్థానంలో సోమవారం రాత్రి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా కొమిరెడ్డి సత్తన్న, ప్రధాన కార్యదర్శి గా ఎస్ ప్రదీప్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ గా నళిని కాంత్,జాయింట్ సెక్రటరీగా ఎన్ సత్యగౌడ్, ట్రేజరర్ సీహెచ్ సుమన్ లైబ్రరీ సెక్రటరీగా షఫీక్ క్రీడలు &సాంస్కృతిక సభ్యులుగా బి సంతోష్, లేడీ రిప్రజెంటేటివ్ గా జి.పద్మ, కార్యనిర్వాహక సభ్యులుగా రెడ్డిమల్ల ప్రకాశం,రహమతుల్ల, సదాశివ్,లను ఎన్నుకున్నారు. ఎలక్షన్ అధికారులు గా గోవిందరావు, పాల్సన్ లు వ్యవహరించారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన వారిని సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి

**కాగజ్ నగర్, సూర్య మేజర్ న్యూస్**

కాగజ్నగర్ పట్టణంలోని సంతోష్ ఫంక్షన్ హాల్లో మంగళవారం రోజు 314 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్



చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్లి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్, ఆర్ఐ సిద్దార్థ్, భాజపా పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ, మండల అధ్యక్షులు పుల్ల అశోక్, సీనియర్ అసిస్టెంట్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.